# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం




# నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రపంచవ్యాప్తంగా
తెలుగువారందరికీ
నూతన సంవత్సర శుభాకాంక్షలు.
కొత్త సంవత్సరం వేళ
సత్సంకల్పంతో ముందుకు వెళ్దాం.
అభివృద్ధి, ఆనందం, ఆరోగ్యంతో
కూడిన మార్పును అందుకుందాం.
మీ ఇంటిల్లిపాదికీ 2023వ
సంవత్సరం
ఆనందమయం కావాలని,
మీ ఆశయాలను నెరవేర్చాలని
మనసారా కోరుకుంటున్నాను

మీ

చంద్రబాబునాయుడు





# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## Voice of the leader

కోనేరు హంపి ఈసారి మరో చారిత్రక విజయాన్ని సాధించారు. ప్రపంచ చెస్ పోటీల్లో రజత పతకం గెలిచిన తెలుగు బిడ్డకు హృదయపూర్వక శుభాకాంక్షలు




వాతావరణం

32° ⌄24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| సోమ | మంగళ | బుధ |
|---|---|---|
| 30° | 31° | 31° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# టిడిపి అన్‌స్టాపబుల్

## ప్రజానీకానికి చంద్రబాబు భరోసా

నూతన సంవత్సరం రాష్ట్రంలో కొంగొత్త ఆశలతో పెనుమార్పులకు కారణం కాగలదని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కి అధికారం అన్ స్టాపబుల్ అని ధీమా వ్యక్తం చేశారు. కోవూరులో శనివారం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ 2022 వ సంవత్సరమంతా విధ్వంసం, అరాచకాలతో ముగిసిందన్నారు. ఒక అవినీతిపరుడు కోట్లు సంపాదిస్తాడు, అయితే వ్యవస్థలను సైతం విధ్వంసం చేసి నిర్వీర్యం చేసినందునే సైకో పాలన అని తాను ప్రస్తావించినట్లు చెప్పారు. ప్రజలలో ఆందోళన, అభద్రతాభావం చోటుచేసుకున్నందువల్లే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ తన సభలకు పెద్దఎత్తున హాజరవుతున్నారు అని తెలిపారు. ప్రజలలో తిరుగుబాటు మొదలైందనటానికి ఇది నిదర్శనం అని ఆయన వెల్లడించారు. వైసీపీ నాయకులలోనూ ఆలోచన మొదలైందని చెప్పారు. రాష్ట్రంపై గౌరవం వున్నవారెవరూ వైసీపీలో కొనసాగలేరన్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ లు ఆ పార్టీలో ఎందుకు కొనసాగాలి? అని ఆయన ప్రశ్నించారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకున్నదన్నారు. ఇప్పటివరకు తమకు ఎదురులేదని భావించిన వారిని ప్రజలు ప్రశ్నించటం ప్రారంభించటంతో భయపడుతున్నారని చెప్పారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకునే ముందస్తు ఎన్నికల ఆలోచనలు చేస్తున్నారని చర్చ జరుగుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి ప్రధానితో ఏం చర్చించారు? ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ల గురించి ఏమైనా మాట్లాడారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. నాడు ఆర్థిక ఇబ్బందులలో వున్న వైసీపీ నాయకులు నేడు కోట్లకు పడగలెత్తటమే రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న అవినీతికి తార్కాణం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపిలోనే రైతులు, యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో తీవ్రమైన నిరాశా నిస్పృహలు చోటుచేసుకోవడమే అందుకు కారణమని ఆయన పేర్కొన్నారు.

> “ మంచివారు ఇతర పార్టీల నుంచి వస్తే తీసుకోవటంలో తప్పులేదు. రాష్ట్రం పట్ల కమిట్మెంట్ వున్న నాయకులు వుంటే ఆహ్వానిస్తాం. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని మర్చిపోము. పార్టీలో వారికి ప్రాధాన్యత కల్పిస్తాం.
> – చంద్రబాబు నాయుడు

LISTEN WATCH

### అభిప్రాయం

టిడిపి హయంలోనే బిసిలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 93% | 3% | 4% |

రేపటి ప్రశ్న : 2022లో రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని భావిస్తున్నారా?

### కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

### చైతన్య దీపిక



# రాష్ట్రానికి మళ్లీ 'చంద్ర' కళ

రాష్ట్రంలో మళ్లీ చంద్రన్న శకం ప్రారంభం అయ్యే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. నూతన సంవత్సరం తొలిరోజే అందుకు నాందిగా నిలిచింది. దాదాపు 30 వేలమంది పేదలకు 'చంద్రన్న కానుక' అందించటం శుభసూచకం. ఈ బృహత్తర కార్యక్రమాన్ని అమెరికాలో ప్రవాసాంధ్రుడు ఉయ్యూరు శ్రీనివాసరావు భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక వంటి వాటిని ప్రజలు మరచిపోయిన తరుణంలో 2023 సంవత్సరారంభం లో చంద్రన్న కానుక పంపిణీ ద్వారా చంద్రబాబు శ్రీకారం చుట్టడం శుభసంకేతంగా భావించవచ్చు. ఇందుకోసం గుంటూరులో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొంటునందున వారికి అసౌకర్యం కలుగకుండా వాలంటీర్‌లను నియమిస్తున్నారు.

రాష్ట్రీయం పేజీ 7



యువగళం జయప్రదం చేయాలి: పనబాడి

ప్రజావాణి పేజీ 9



చంద్రన్న కానుక పంపిణి ఏర్పాట్లు పరిశీలిస్తున్న నేతలు

చైతన్యరథం పేజీ 14



భువనేశ్వరిచే ఎన్టీఆర్ ట్రస్ట్ కేలండర్, డైరీ ఆవిష్కరణ

ప్రత్యేకం పేజీ 15,16,17



భరోసా @ చంద్రబాబు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023లో అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నా. కొత్త ఏడాదిలో మరింత ఉత్సహంతో ముందుకు సాగుదాం.

- అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు

చరమగీతం పాడాలి

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

యువతను చైతన్యపరచడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట మహాపాదయాత్ర చేస్తున్నారని మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు అన్నారు. డెంకాడ మండలం అక్కివరంలో పాదయాత్రకు సంఘీభావంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పాదయాత్ర లోగో ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలింపించాలని విజ్ఞప్తి చేశారు.

బుద్ధి చెప్పండి

## నిరుద్యోగులను అణచివేస్తున్న వైసిపి ప్రభుత్వం

వైసిపి అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్ల పాలనలో నిరుద్యోగ యువతను నిర్లక్ష్యంగా చూస్తూ అణగదొక్కుతోందని కురుపాం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి తోయక జగదీశ్వరి మండిపడ్డారు. గుమ్మలక్ష్మీపురం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు నిరసన చేపట్టారు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాల ప్రజలు వివక్షకు, నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు.

పిలుపు

## యువగళాన్ని విజయవంతం చేయాలి: కరణం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టమన్న యువగళం విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. రాష్ట్రంలో పాలన అధ్వాన్నంగా మారిందని, వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓటమి తథ్యమన్నారు.



# కబ్జాల ప్రభుత్వం ఉండటం మన ఖర్మ

- శ్మశానం ఆక్రమించినా అడిగే నాథుడే లేడు
- టీడీపి రాష్ట్ర కార్యదర్శిబోండా జగన్నాథం

విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెంలో నిర్మిస్తున్న ఎమ్.వి.వి. పార్క్ నిర్మాణాలు వద్ద టీడీపీ కార్యకర్తలు నిరసన తెలిపారు. శ్మశానం కబ్జా చేసినా, అధికారులు చర్యలు తీసుకోలేదు అంటూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్ ) ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ అంటూ నినాదాలు చేశారు. రైవాడ కాలువ ఒకవైపు, శ్మశానం మరొక వైపు కబ్జా చేసి వ్యాపారం చేసుకుంటున్నా ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదని ఆటువంటి ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉండటం మన ఖర్మ అని ఆరోపించారు. ఎంపిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే శ్మశానం వద్ద నిర్వాసిత కాలనీ ప్రజల ఆధ్వర్యంలో రలే నిరాహార దీక్షలు చేపడతామని అన్నారు. భారీ నిర్మాణాలతో వ్యాపారం చేసుకొని ఎంపి వెళ్లిపోయాక అపార్ట్మెంట్‌లు కొనుకున్న ప్రజలు అవస్థలు పడతారని, నిర్వాసిత కాలనీలో ఉన్న ప్రధాన కాలువలోకి ఆ భారీ నిర్మాణాలు నుంచి వచ్చే నీరు, వ్యర్థలు నిలిపివేస్తామని ముందుగా హెచ్చరించారు.

# వైసిపి పాలనలో అప్పల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రం: పైలా

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో భాగంగా శుక్రవారం రాత్రి దేవరాపల్లి మండలం బోయిల కింతాడ గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో రచ్చబండ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ టిడిపి నేత పైలా ప్రసాదరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. టిడిపి నాయకులు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలింపించాలని కోరారు.

ఎప్పటికి మోక్షం

## రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు

గ్రామాల్లో రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నారని పైలా ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా మందికి పెన్షన్లు తొలగించాలరని, దానికి సంబంధం లేని జవాబు చెబుతున్నారన్నారు. ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదన్నారు.



## 'యువగళం'కు యువత మద్దతు తెలిపేలా చూడండి

అచ్చుతాపురం మండలం టీడీపీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో మండల టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మహా పాదయాత్రకు మద్దతు తెలిపేందుకు ఈ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ పాల్గొన్నారు. నారా లోకేష్ , 'యువ గళం' పేరుతో 400 రోజులు 4000 కి. మీతో సుదీర్ఘమైన మహా పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. ఈ పాదయాత్రలో యువతను చైతన్య పరిచి వారి అభిప్రాయాలు ఆకాంక్షలను తెలుసుకోవడానికి, ప్రశ్నించే హక్కును కోల్పోయిన యువ గొంతుకులకు అండగా నిలిచేందుకు, రాష్ట్రంలోని రాక్షస పాలన ఎత్తిచూపుతూ, రాష్టంలో మహిళలు రైతులు ఎదుర్కొన్న సమస్యలను వినేందుకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నారని ఈ మహా పాదయాత్రకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలకాలని తీర్మానం చేశారు.




LISTEN

నారా లోకేష్ చేపట్టనున్న యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపికి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచి, దోపిడీ పాలన సాగిస్తున్నారు.

-వేగుళ్ల జోగేశ్వరరావు, మండపేట ఎమ్మెల్యే



# తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే దళితులకు మేలు, సంతోషం

-పేరంపేటలో జై భీమ్ జై తెలుగుదేశం
- ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుమర్తి

దళితులు సంతోషంగా ఉండాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలని జంగారెడ్డిగూడెం మండలంలోని పేరంపేట గ్రామంలో జై భీమ్, జై తెలుగుదేశం కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుమర్తి రామారావు అన్నారు. శనివారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గోలి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆకుమర్తి మాట్లాడుతూ దళిత ఓట్లతో గెలుపొందిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దళితులపైన కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కూడా దారి మళ్ళించారని అన్నారు.




LISTEN

జంగారెడ్డిగూడెం పేరంపేటలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆకుమర్తి రామారావు. నాయకులు గోలి రామకృష్ణారెడ్డి, కంకిపాటి కుమారి, గెద్దల శ్రీను, గంటా రామారావు, కంకిపాటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

బాధలు

### అత్తిలిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి స్పందన

తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వినూత్నంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండలం వరిగేడు ఎర్రనీలిగుంట గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శుభాలు

### కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

జీలుగుమిల్లి మండల ప్రజలందరూ కొత్త సంవత్సరం సంతోషంగా ఉండాలని జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోంసుందరం అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బాసిన రాజుబాబు, సుంకవల్లి సాయి, ఆకిరెడ్డి ప్రసాద్, నాలి శ్రీను, రాసాన్నగూడెం నాయకులు శివాజీ, దాము, ఉదయ్ పండు, వనమా వెంకటేశ్వరరావు, చీమకుర్తి శ్రీను జగ్గారావ్, గంట వెంకటేష్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

విచారకరం

### కందుకూరు మృతులకు నేతల నివాళి

ఇటీవల కందుకూరులో జరిగిన ఘటనలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన మృతులకు ముదినేపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులైన కొడాలి వినోద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొడాలి వినోద్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిందే

సామర్లకోట పట్టణం 22, 31 వార్డుల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన రచ్చబండ, "ఇదేమీ ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమాలు నిర్వహించారు. చినరాజప్ప మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. ప్రజలకు ఇబ్బందులు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని తెలిపారు. ఇసుక, మద్యం మాఫియా పేట్రేగిపోతోందని విమర్శించారు. సామర్లకోట వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను వారితోనే ఒక పత్రంలో నింపి సేకరిస్తున్నారు.

## మంచికోసం

### అందరికీ శుభం కలగాలి:మొడియం

తెలుగు దేశం సీనియర్ నాయకులు, పోలవరం మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ సంతోషలతో ఉండాలని అయన అన్నారు. వారి నివాసం రాజానగరం వద్ద విందుకు ఆహ్వానించారు.

అసంతృప్తి

### తెలుగుదేశం వస్తేనే సమస్యలకు పరిష్కారం

ముదినేపల్లి మండలంలోని కోరగుంటపాలెం గ్రామంలో కైకలూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దావు నాగరాజు ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బత్తుల రవి, కేశవరావు, రాధా, నాగరాజు, నాగబాబు, ముచ్చు సుబ్బారాయుడు, ముచ్చు పాములు, అచ్చుత కోటేశ్వరరావు, దాసరి శ్రీను, పంతగాని నాగ శ్రీనివాస్, పత్తి శివ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



LISTEN

ఆక్వా, వ్యవసాయ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉండి ఎమ్మెల్యే రామరాజు సైకిల్ యాత్రకు ఎల్ఎన్ పురంలో స్వాగతం పలుకుతున్న పార్టీ నేతలు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



నిత్యావసర ధరలు పెరిగి, పన్నుల భారం సామాన్యుడిని కుంగదీస్తుంటే స్పందించని రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు ఘటనను మాత్రం రాజకీయం చేయడం సమంజసమా..?

- శావల దేవదత్, టిడిపి తిరువూరు ఇన్‌చార్జి

## సంక్షిప్తం

మేముసైతం

### లోకేశ్ యాత్రను విజయవంతం చేద్దాం

రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టీడీపీ నేత చదలవాడ అరవిందబాబు యువతకు పిలుపునిచ్చారు. యాత్రకు నరసరావుపేట నుంచి భారీగా తరలివెళ్లాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకునేందుకు లోకేశ్ ఈ యాత్ర చేపట్టారన్నారు.

పోరాటం

### పెనుగంచిప్రోలులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమం శనివారం పెనుగంచిప్రోలు మండలం ముళ్లపాడు గ్రామంలో జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తాము పడుతున్న ఇబ్బందులను వివరించారు.

ఆగ్రహం

### దిగజారిన జగన్.. మతిభ్రమించిన ధర్మాన..

'దిగజారి మాట్లాడుతున్న సీఎం జగన్, మతిభ్రమించి మాట్లాడుతున్న మంత్రి ధర్మాన' అంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. కందుకూరు ఘటనను రాజకీయం చేయటం తగదన్నారు. చంద్రబాబు వల్లే కందుకూరు మరణాలు జరిగి ఉంటే ఆయనపై హత్యానేరం కేసులు ఎందుకు మోపలేదని ప్రశ్నించారు. అసలు ఏపీకి రాజధాని ఏర్పాటు చేయాలన్న ఆలోచన జగన్‌కు లేదన్నారు. ధర్మాన మంత్రిగా అనర్హుడన్నారు.

# యువగళం పాదయాత్రకు అండగా నిలిచి విజయవంతం చేద్దాం

తోడ్పాటు

'యువగళం' పాదయాత్రను విజయవంతం చేయాలని, యువత ప్రతి ఒక్కరూ లోకేశ్‌తో కలిసి నడవాలని, మెరుగైన ఆంధ్రప్రదేశ్ కోసం పాటుపడాలని పలువురు టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలో టీడీపీ నాయకుడు కాటమ కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత నాయకులంతా కలిసి ఈపూరు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ లోకేశ్ పాదయాత్ర కుప్పం నుంచి ప్రారంభమవుతుందని, 400 రోజులు, 4వేల కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర ఉంటుందన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు టీడీపీ ఇచ్చిన రూ.3వేల భృతిని జగన్ రద్దు చేశాడన్నారు. దేశంలో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోనే 1.5 కోట్ల మంది యువత నిరుద్యోగులుగా ఉన్నారన్నారు.

మండిపాటు

### అన్ని పథకాలు రద్దు చేశారు

బీసీలకు సంబంధించిన 30 పథకాలు, ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలు, మైనారిటీలకు సంబంధించిన 10 పథకాలు రద్దుచేసి ప్రజలను రోడ్డున పడేశారని టీడీపీ నేతలు ప్రభుత్వంపై మండిపడ్డారు.



LISTEN

విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద 'యువగళం' పాదయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ నాయకులు



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా శనివారం నందిగామ మండలం అడవిరావులపాడులో పర్యటించి స్థానికుల సమస్యలు నమోదు చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఆవిష్కరణ

### యువత సమస్యలు తెలుసుకునేందుకే 'యువగళం' యాత్ర

యువత హక్కులు, సమస్యలపై పోరాడేందుకు టీడీపీ యువ నాయకుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జనవరి 27 నుంచి పాదయాత్రను ప్రారంభిస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి వన్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం ఆయన 'యువగళం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ ఇరుకు రోడ్లలో సభలు జరపాల్సిన అవసరం లేదని, అన్ని పార్టీలు సభలు జరిపే చోటే తాము కూడా నిర్వహించామన్నారు. కందుకూరు దుర్ఘటనను కూడా వైసిపి నాయకులు రాజకీయ చేయడం తగదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరెంట్ చార్జీలు, ఆర్టీసీ టికెట్లు, ఇంటిపన్నులు అన్నీ పెరిగిపోయాయని మండిపడ్డారు. చెత్త మీద పన్ను వేసిన చెత్త సీఎం జగన్ అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందట్లేదని, చేతనైతే రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే జగన్ గద్దె దిగాలని హితవు పలికారు. వెనుకబడిన వర్గాలు, చేనేత కార్మికులు రోడ్లెక్కారని పేర్కొన్నారు. వైసిపిని ఇక ఇంటికి పంపాలని, టీడీపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల యువత నిర్వీర్యమైంది. ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. యువతకు ఉద్యోగాలు రావాలంటే జగన్ వెంటనే గద్దె దిగిపోవాలి.

– డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే, కొండపి



అనుకోని ఘటన

సంఘీభావం

## టిడిపిలో చేరిన 20మంది యువకులు

నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకొని కొండపి నియోజకవర్గానికి వెళుతున్న చంద్రబాబు, మన్నేటికోట అడ్డ రోడ్డు వద్ద శనివారం పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హారతులతో ఘనస్వాగతం పలికారు. మన్నేటికోట గ్రామానికి 20 మంది యువకులు, చంద్రబాబు సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. చంద్రబాబు వారిని పార్టీలో ఆహ్వానించారు.

పిలుపు

## యువగళానికి మద్దతు తెలిపాలి: కందుల

ప్రకాశం జిల్లా మార్కాపురంలోని ప్రెస్‌క్లబ్‌లో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తోందని, టిడిపి హాయంలో నిరుద్యోగ భృతి కింద రూ. 3000 అందించిన ఘనత చంద్రబాబుదేనని, త్వరలో నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్రగా వస్తున్నారని, ప్రజలు, యువకులు మద్దతు తెలపాలని కోరారు.

కష్ట సమయం

## మృతుల కుటుంబాలకు నివాళి

ఈనెల 28న కందుకూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా జరిగిన దుర్ఘటనలో ఎనిమిదిమంది టిడిపి కార్యకర్తలు మృతి చెందారు. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుతూ లింగసముద్రం మండలం చిన్నపవనిలో శుక్రవారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



LISTEN

కందుకూరు ఘటనలో మృతి చెందిన టీడీపీ నాయకుల సంతాప సూచికంగా ఒంగోలులో శుక్రవారం రాత్రి క్యాండిల్ ర్యాలీ చేసిన దామచర్ల, తదితరులు

# కందుకూరు ఘటనపై వైసిపి శవరాజకీయాలు మానుకోవాలి

ఇదేం ఖర్మ

కందుకూరులోని చంద్రబాబు పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న ఘటన బాధకరమని, దీనిపై వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. కందుకూరులో మరణించిన వారికి ఒంగోలులో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. స్థానిక ఎన్టీఆర్ భవనం నుంచి అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దామచర్ల మాట్లాడుతూ పార్టీ కోసం ప్రాణాలు పోగొట్టుకున్న కార్యకర్తల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా టీడీపీ ఆదుకుంటుందని చెప్పారు. ఇప్పటికే ఒకొక్కరి కుటుంబానికి రూ.26 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు తెలిపారు. అలాగే వారి పిల్లలను ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థల్లో ఉచిత విద్యకు కూడా ఏర్పాటు చేశామన్నారు. వారి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా కొంచెంసేపు మౌనం పాటిం చి తమ సానుభూతిని తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విషాదం

## కొత్త సంవత్సరం వేడులకు దూరం

ఏటా ఒంగోలు టిడిపి కార్యాలయంలో డిసెంబరు 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు దామచర్ల తెలిపారు. కందుకూరు ఘటనకు చింతిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా మార్కాపురంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటింటికి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా నాయకులకు చంద్రబాబు ప్రశంస

టీడీపీ నేత చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన విజయవంతం కావడంతో ఆ పార్టీలో జోష్ నిండింది. మాజీ మంత్రి సోమిరెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ ఆజీజ్ తదితరులు చక్కటి సమన్వయంతో నెల్లూరు జిల్లా పర్యటన విజయవంతం అయ్యేలా నిరంతరం కష్టపడ్డారని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ప్రధాన నాయకులకు కాస్త అక్షింతలు వేసిన చంద్రబాబు నెల్లూరు పర్యటన విజయవంతం కావడంతో వారిని ప్రశంసించారు.

యువత గళాన్ని వినిపించేందుకే లోకేశ్ పాదయాత్రను చేపడుతున్నారు. ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలి

- పరిటాల సునీత, మాజీ మంత్రి



## సంక్షిప్తం

ఆగ్రహం

### అరాచక పాలనను నిరుద్యోగులే కూల్చేయాలి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు నిరుద్యోగులు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే టిడిపి పాణ్యం ఇన్‌చార్జి గౌరు చరిత అన్నారు. కల్లూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. యువతను తట్టిలేపుతూ వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై లోకేశ్ సమరశంఖం పూరించనున్నారని, యాత్రకు అంతా కలిసిరావాలన్నారు.

పోరాటం

### తిరుపతిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమం శనివారం తిరుపతిలోని 29వ వార్డులో జరిగింది. టిడిపి తిరుపతి ఇన్‌చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొలుత కందుకూరు మృతులకు సంతాపం తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. క్లస్టర్ ఇన్‌చార్జి బుల్లెట్ రమణ, పార్టీ సీనియర్ నాయకులు రామూర్తి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాంక్ష

### రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబును గెలిపించాలి

లోకేశ్ 'యువగళం' పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. చిత్తూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ వైసిపిని ఓడించి, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర భవితను కాపాడాలన్నారు. అనంతరం పాదయాత్ర లోగో బ్యానర్‌ను, పార్టీ చిత్తూరు పార్లమెంట్ లీగల్ సెల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం పూడి పంచాయతీలో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నాయకుడు గాలి మురళీనాయుడు తదితరులు

కలిసికట్టుగా..

### నారా లోకేశ్ పాదయాత్రకు మద్దతు పలుకుదాం

టిడిపి యువనేత లోకేశ్ పాదయాత్రకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుదామని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గంలోని ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆగడాలను ప్రజలకు వివరించి చెప్పేందుకు లోకేశ్ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. యువత, టిడిపి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరు ఘటనపై వైసిపి శవ రాజకీయాలు : టిడిపి

**ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో పూడి పంచాయతీ టిడిపి నాయకుల ఆగ్రహం**

కందుకూరు సభలో టిడిపి కార్యకర్తలు మృతిచెంది రాష్ట్రమంతా శోకసంద్రంలో ఉంటే వైసిపి నాయకులు మాత్రం శవ రాజకీయాలు చేస్తున్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం, పూడి పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు మండిపడ్డారు. శనివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు చెత్తమ నాయుడు, సుగుణమ్మ హయాంలో, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సహకారంతో రోడ్లు, హౌసింగ్ కాలనీలు, వాటర్ ట్యాంకులు, పాఠశాల భవనాలు, కాంపౌండ్ వాల్స్, బాత్‌రూమ్‌లు, రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటామని, ఇదంతా తెలుగుదేశం హయాంలోనే జరిగిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాత్రి పగలు తేడా లేకుండా ఏరులోని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా, టిప్పర్ల ద్వారా తోడేస్తున్నారని, బోర్లు ఎండిపోయి, పైర్లు పండని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయని నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

మండిపాటు

### ధరలు భారీగా పెంచేశారు

నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెంచేసిన ఈ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచిందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఇదేం ఖర్మ.. లో ప్రతి గడపలో ధరల పెరుగుదల గురించే చెబుతున్నారన్నారు.




LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..లో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలో పర్యటిస్తున్న టిడిపి నేత పరిటాల శ్రీరామ్

చైతన్యరథం
https://www.telugudesam.org/

"రాష్ట్ర ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ యువతకు మంచి భవిష్యత్ ఇచ్చే దిశగా అడుగులు వేద్దాం. కొత్త ఏడాదిలో అంత మంచి జరగాలని కోరుకుందాం
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

మైలవరం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బొమ్మసాని జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన మాట-మంతి కార్యక్రమం జరిగింది. చెన్నుపాటి ఉషారాణి పాల్గొని ప్రసంగించారు.

నిర్లక్ష్యం

## యువతను నిర్లక్ష్యంగా చూస్తున్న వైసిపి

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడున్నర ఏళ్ల పాలనలో నిరుద్యోగ యువతను నిర్లక్ష్యంగా చూస్తూ అనగదొక్కిందని కురుపాం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి తోయక జగదీశ్వరి మండిపడ్డారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జగన్మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాల ప్రజలు వివక్షత, నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు.



పిలుపు

## యువతకు భరోసా కల్పించేందుకే యువగళం

నిరాశతో బ్రతుకుతున్న యువతకు భరోసా కల్పించేందుకే యువగళం పేరిట నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.బి.ప్రణవ్ గోపాల్ అన్నారు. వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల యువత నిర్వీర్యం అయిపోయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోయినా ప్రైవేట్ ఉద్యోగాలకు వెళ్దామన్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలి వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. స్థానికులకు 75% ఉద్యోగాలు అని ప్రకటించినప్పటికీ ఆచరణ లేకపోవడంతో యువత తీవ్రమైన ఆవేదనలో ఉన్నారని .రెండు లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని యువతను వైసిపి ప్రభుత్వం నిలువునా మోసం చేసిందన్నారు. ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపం చెంది చాలామంది యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

డేంజర్ బెల్స్

# పండగల వేళ అప్రమత్తత చాలా ముఖ్యం

దేశంలో నిదానంగా విస్తరిస్తున్న కరోనా
ఆందోళన వద్దంటూన్న వైద్యులు, మాస్క్ తప్పనిసరి

కొన్ని రోజులుగా కరోనాకు సంబంధించిన వార్తలు పెద్దగా లైమ్‌లైట్‌లోకి రాలేవు. దాదాపు రెండేళ్లు ప్రపంచాన్ని వణికించిన మహమ్మారి తర్వాత శాంతించింది. అయితే తాజాగా మరోసారి చైనాలో వెలుగు చూసిన బీఎఫ్7 వేరియంట్‌తో ఒక్కసారిగా అలజడి చెలరేగింది. చైనాలో రోజురోజుకీ పెరిగిపోతున్న కరోనా కేసులు, మరణాలతో ప్రజల్లో మళ్లీ భయాందోళనలు మొదలయ్యాయి. దీంతో వాట్సాప్ యూనివర్సిటీలో మరోసారి రకరకాల వార్తలు హల్చల్ చేస్తున్నాయి.
విదేశాల నుంచి భారత్‌కు వలసలు ప్రారంభమయ్యాయి. దీంతో అధికారులు అలెర్ట్ అయ్యారు. కరోనా పరీక్షలు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది.
పండుగల వేళ మరింత జాగ్రతగా ఉండాలంటున్నారు వైద్యులు. బహిరంగ ప్రదేశాలలో, జనసంచారం ఉన్న చోట తప్పనిసరిగా మాస్క్ ధరించాలన్నారు. చేతులను శానిటైజర్ ద్వారా శుభ్రపరిచుకోవాలన్నారు. అయితే ఆందోళన చెందాల్సిన పని లేదు గాని అప్రమత్తంగా ఉంటే చాలంటున్నారు వైద్యులు. కరోనాకు ఈ చిట్కాలు పాటిస్తూ సరి. కరోనా నిబంధనలు పాటించడం ద్వారా ఈ మహమ్మారి బారిన పడకుండా ఉండొచ్చు, నిత్యం చేతులు శుభ్రంగా వాష్ చేసుకోవడం, నోటికి మాస్క్ ధరించాలి.బహిరంగ ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లో మాస్క్ తీయకండి. భౌతిక దూరాన్ని పాటించండి. బూస్టర్ డోస్ అందుబాటులో ఉంటే వెంటనే తీసుకోవాలి. ఏమాత్రం కరోనా లక్షణాలు కనిపించినా వెంటనే క్వారంటైన్‌లోకి వెళ్లి తగిన చికిత్స తీసుకోవాలి. అని వైద్యులు సూచిస్తున్నారు. ఇండియాలో గత వారంతో పోలిస్తే పరి రెట్లు ఎక్కువ కేసుల నమోదయ్యాయి. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ వారంలో తిరుపతి, వైజాగ్‌లో రెండు కేసులు వెలుగు చూశాయి. సంక్రాంతి తరువాత కరోనా విజృంభించే ప్రమాదం ఉన్నందన ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.

రెపరెపలు

## నగరిలో టిడిపి జెండా ఎగరాలి

నగరి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరాలని నియోజకవర్గ ఇన్‌చార్జి గాలి భాను ప్రకాశ్ అన్నారు. స్థానిక నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2022లో టిడిపి అనేక అటుపోట్లు ఎదుర్కొని ప్రజల సమస్యలమైన సమర్ధవంతంగా పోరాడమన్నారు. జనవరిలో యువనేత లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలపై మరింత పోరాడాలన్నారు. నగిరిలో టిడిపి జెండా ఎగరాలన్నారు.

# యువగళం జయప్రదం చేయాలి: వనమాడి

రాష్ట్రంలో సైకో ప్రభుత్వం నడుస్తోంది. పరిపాలన చేతకాని ముఖ్యమంత్రితో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే వనమడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులను నట్టేట ముంచారని. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జనవరి 27 నుంచి 400 రోజుల పాటు చేపట్టనున్న 'యువగళం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి' అని తెలిపారు.




LISTEN

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వనమడి కొండబాబు తదితరులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1894



సత్యేంద్ర నాథ్ బోస్ జయంతి. సైద్ధాంతిక భౌతిక శాస్త్రంలో ప్రత్యేకత కలిగిన భారతీయ భౌతిక శాస్త్రవేత్త.




# చైతన్యరథం

ఆదివారం, 1 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1989లో పార్లమెంట్ భవనంలో రాజీనామాలు ప్రకటించిన సందర్భంలో జాతీయ నేతలతో నేషనల్ ఫ్రంట్ చైర్మన్ ఎన్టీఆర్

## కొత్త అప్పుల కోసం సర్కారు వారి పాట

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్న విషయం తెలిసిందే . ఈ అరాచకానికి మూల బిందువైన సీఎం జగన్ శాడిస్ట్ అధికారులకు రోల్ మోడల్ గా మారారు. పాలకుల ఆదేశాలు అమలు బాధ్యత అధికారుల పైన ఉన్న మాట వాస్తవమే, అయితే దాని కోసం కొంతమంది ఎంచుకుంటున్న మార్గం శాడిజాన్ని తలపిస్తోన్నది. ఇందులో ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ల గురించి చెప్పుకోవాలి. పాలకులే అలా ఉన్నప్పుడు తాము చేస్తే మాత్రం తప్పా? అన్న అహంకార భావన వారిలో కనిపిస్తోంది. ప్రజల నుంచి పన్నులు, రుసుముల వసూళ్లకు నగరపాలక, పట్టణాల మున్సిపల్ కమిషనర్లు చట్ట వ్యతిరేక చర్యలకు దిగుతున్నారు. చెత్తపన్ను చెల్లించటం లేదని దుకాణాల ముందు చెత్త వేయించడం, ఆస్తి పన్ను వసూళ్లకు కుళాయి కనెక్షన్లు కట్ చేయడం, పన్ను చెల్లించకుంటే ప్రభుత్వ భవనాలు నిర్మిస్తామని ఖాళీ స్థలాల్లో బోర్డులు పెట్టడం ద్వారా ప్రజలను భయభ్రాంతులను చేయడం విచారకరం. పాలకులకు కావాల్సింది కూడా ఇదే కాబట్టి కిమ్మనడం లేదు.
ప్రైవేటు స్థలాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తామని ఖాళీ స్థలాల్లో బోర్డులు అధికారం కమిషనర్లకు లేదన్న విషయం తెలుసుకుంటే మంచిది. పన్నులు వసూలు చేసే విషయంలో పట్టణ, నగరపాలక సంస్థల సంస్థలు ఎలా వ్యవహరించాలో పురపాలక చట్టం - 1955లో స్పష్టంగా ఉంది. ఆ చట్టానికి 2013లో వివిధ సవరణలు చేసి 238, 278 సెక్షన్లను కమిషనర్లు అధ్యయనం చేస్తే మంచిది లేదా కోర్టులు చేత మొట్టికాయలు వేయించుకోవాల్సి వస్తుంది.

## ఉసురు తీస్తున్న జగన్ సర్కార్

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పాలకుల ఉపన్యాసాలు ఊకదంపుడేనని స్వయంగా ప్రభుత్వ సంస్థ అయిన విజిలెన్స్ విభాగం జగనన్న విద్యార్థి కానుక డొల్లతనం తనిఖీల్లో వెలుగు చూసింది. ఎంతో పగడ్బందీగా,నాణ్యమైన వాటిని అందిస్తున్నామని ఇప్పటివరకు పాలకులు చెప్తున్న మాటలు అబద్ధమని తేలిపోయింది. మూడు యూనిఫారంల కోసమని వస్త్రం ఇస్తే అది రెండిటికే సరిపోతుందట. చిరిగిపోయిన బ్యాగుల వెనక్కిస్తే కొత్తవి ఇవ్వటం లేదు. సరిపడా సైజులలో బూట్లను అందించడం లేదు. అవి బడుల్లోనే మూలుగుతున్నాయి. అంతేగాకుండా చాలా స్కూళ్లల్లో పాఠ్య పుస్తకాల సైతం అందడం లేదు మధ్యాహ్నం భోజనం సంగతి కూడా ఇలాగే ఉందన్న విమర్శలు ఉన్నాయి.

# టిడిపి వైపు బిసిల చూపు: అధికారపార్టీలో అసహనం




శ్రీనివాస ప్రసాద్

అధికారపార్టీలో అసహనం తారస్థాయికి చేరుకుంటున్న సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ విషయాన్ని బహిర్గతం చేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనలకు అంచనాలకు మించి ప్రజాస్పందన వస్తోంది. అధికార పార్టీ ఎంతగానో ఆశపెట్టుకున్న బిసి ఓటుబ్యాంకు కు గండిపడినట్టు అంచనా. తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి ఆయువుపట్టుగా వున్న బిసిలు తాజా పరిణామాల నేపథ్యంలో తిరిగి ఆ పార్టీ



వైపు మొగ్గు చూపుతున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. చంద్రబాబు పర్యటనల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బిసి సదస్సులలో వివిధ కులాల ప్రతినిధులు వ్యక్తం చేస్తున్న స్పందన, వారంతా టిడిపి వైపు ఆకర్షితులు అవుతున్నారన్న వాదనకు బలం చేకూరుస్తుంది. క్షేత్రస్థాయిలో ఈ పరిణామాలను అధికార పార్టీ ఎమ్మెల్యేలు పసిగట్టి. నాలుక్కరుచుకుంటున్నారు. బిసి సంక్షేమం పేరుతో అధికార పార్టీ వేసుకున్న ముసుగు తొలగిపోతుండటంతో ఆ పార్టీ నాయకులలో అసహనం, అసంతృప్తిగా మారి అంతర్యుద్ధానికి దారి తీస్తున్నట్లు ఆ పార్టీ యంత్రాంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది.గతంలో గుంభనంగా వున్న అసంతృప్తి ఇప్పుడు బాహాటంగా వెళ్లగక్కే స్థితికి చేరుకుంది. దాదాపు ప్రతి జిల్లాలోనూ కనీసం నలుగురైదుగురు ముఖ్యనాయకులు అసంతృప్తితో ఉన్నట్టు అధికార పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. రానున్న ఎన్నికల ముఖచిత్రం అప్పుడే వారికి సాక్షాత్కరిస్తోంది. వైసీపీలో అసంతృప్త నాయకుల పరిస్తితి ఇప్పుడు అగమ్యగోచరంగా తయారయింది. వారిలో కొంతమంది మితిమీరిన అధికార దర్పం ప్రదర్శించి విపక్ష పార్టీలపై వేధింపులకు దిగిన సందర్భాలున్నాయి. దీంతో వారు ఇతర పార్టీలలోకి వెళ్ళటం, అక్కడి శ్రేణులు మన్ననలు పొందటం అంత సులువైన విషయం కాదు.

WATCH

LISTEN

చైతన్యరథం

https://www.telugudesam.org/



సీఎం జగన్ చేస్తున్న విధ్వంసకర పాలనతో రాష్ట్రం అధోగతి పాలైంది. ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని, ఏడాదికో జాబ్‌క్యాలెండర్ ఇస్తామని నిరుద్యోగుల్ని నిండా మోసగించిన ఘనత జగన్‌దే.

- డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### కేంద్రం అనుమతి లేకుండా మెడికల్ కాలేజీనా: అయ్యన్న

కేంద్రం అనుమతి లేకుండా నర్సీపట్నంలో మెడికల్ కాలేజీకి సీఎం జగన్ ఎలా శంకుస్థాపన చేస్తారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు విమర్శించారు. ఇది సీఎం స్థాయి వ్యక్తి ప్రజలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. ఏపీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, ఈ నేపథ్యంలో కోట్ల రూపాయలతో ఎలా అభివృద్ధి చేస్తారని, ప్రజలను మోసగించడంలో జగన్‌కు మించినవాడు లేడని విమర్శించారు. ఈసందర్భంగా పలు అంశాలపై సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. రానున్నది టీడీపీ పాలనేనని స్పష్టం చేశారు.



### కందుకూరు ఘటనతో శునకానందంలో వైసిపి: ఆనందబాబు

జగన్ ఆదేశాలతో కందుకూరు ఘటనపై విష ప్రచారం చేస్తూ శునకానందం పొందుతున్నారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. కందుకూరు విషాద ఘటనపై మానవత్వం ఉన్నవారంతా అయ్యోపాపం అన్నారు. వైసీపీ నేతలు, ఆ పార్టీ పేటీఎమ్ బ్యాచ్ మాత్రం దుష్టప్రచారంతో వికృతానందం పొందుతున్నారని నిప్పులు చెరిగారు. జగన్ నీకులాగా పార్ట్ టైమ్ పాదయాత్రలు చేయడం, ప్రజల్ని గ్రాఫిక్స్‌లో చూపడం మాకు, మా పార్టీకి తెలియదు. చంద్రబాబు సభలకు వస్తున్న జన సునామీలు చూసి నీకు వెర్రిపట్టింది. అదే జన సునామీ జగన్ సర్కార్‌ని ముంచెత్తే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. జగన్‌కు ఉన్న ప్రచార పిచ్చి దేశంలో ఎవరికి లేదన్నారు.



### శవ రాజకీయాలు చేస్తున్న సిఎం: బండారు

నర్సీపట్నం వచ్చి ఉత్తరాంధ్రలో ఏం అభివృద్ధి చేశారో చెప్పడం మానేసి సిఎం శవ రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు జగన్‌కు మానవత్వం ఉందా..? చంద్రబాబు సమావేశాలు చూసి జగన్‌కు భయం పట్టుకుందన్నారు. చంద్రబాబు గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తండ్రి చనిపోతే అధికారం కోసం సంతకాలు చేయించి శవ రాజకీయం మొదలుపెట్టింది నీవుకాదా? అని ప్రశ్నించారు. సుమారుగా జగన్ యాత్రలో పది మందికి పైగా చచ్చిపోయారు. ఒక్కరినైనా పరామర్శించారా? ఒకరినైనా ఆదుకున్నారా? కనీసం సాయం చేసావా? అని నిప్పులు చెరిగారు.



### జగన్ పాలనంతా మోసం, అన్యాయం: దేవినేని ఉమా

ముఖ్యమంత్రి పాలనంతా అవినీతిమయం, మోసమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కేతనకొండ గ్రామంలో 'ఇదేంఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ జగన్ పాలనంతా అస్తవ్యస్తంగా ఉందన్నారు. అవ్వాతాతల ముఖంలో చిరునవ్వంటూ పెన్షన్ల కట్ చేశారు. సన్న బియ్యంమంటూ ఉన్న బియ్యాన్ని అమ్మకుంటున్నారని విమర్శించారు. జాబ్ కాల్యెండర్ అని యువతను నట్టేటా ముంచారని మండిపడ్డారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సిఎంను చేయాలన్నారు. దేశంలో ఆంధ్రా క్రైమ్ రేట్‌లో మొదటి స్థానంలో ఉందని ధ్వజమెత్తారు.

## న్యూ ఇయర్‌జోష్



LISTEN

గుంటూరులో చంద్రన్న కానుక పంపిణీకి భారీ స్థాయిలో జరిగిన ఏర్పాట్లు



# ఓటేశాం అవస్థలు పడుతున్నాం

ఆవేదన



"ఒక్క అవకాశం అంటే నమ్మి ఓటేశాం... కానీ ఇప్పుడు అవస్థలు పడుతున్నాం" అని రాష్ట్ర ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు. గత మూడున్నరేళ్లగా రాష్ట్రంలో ఏ ఒక్క రోడ్డు బాగుచేయలేదని, ఒకవేళ బాగుచేసిన ఈ వర్షాలకు అవి కొట్టుకుపోయాయని రాష్ట్ర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ప్రకాశం జిల్లా మెట్లవారి పాలెం గ్రామాన్ని ప్రధాన రహదారిగా ఉన్న మట్టి మార్గం పూర్తిగా ధ్వంసం అయ్యింది. దీన్ని తారు రోడ్డుగా మార్చేందుకు రెండేళ్ల క్రితం ఇరువైపులా మట్టి తవ్వివదిలేశారు. పట్టించుకునే నాథుడే లేడు. వర్షాలకు పరిస్థితి మరింత దిగజారింది. వర్షం పడినప్పుడల్లా రోడ్డు బురదమయంగా మారడం ద్విచక్రవాహనదారులు నెట్టుకుంటూ వెళాల్సిన పరిస్థితి ఏర్పడింది. ద్విచక్రవాహనదారులు బురదలోనే తమ నిరసన తెలియజేశారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి మా బాధలు అర్థం చేసుకుని త్వరగా రోడ్డు పనులు జరిగేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హెూటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.

# ఆధ్యాత్మిక గిరి ప్రకృతి అందాల నగరి

విజయవాడ ఆధ్యాత్మికతకే కాదు, ప్రకృతి అందాలకూ నెలవే. ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మవారి పేరుతో వెలసిన ఈ చారిత్రక నగరం 'బెజవాడ'గానూ ప్రసిద్ధిగాంచిన సంగతి తెలిసిందే. ఒక వైపు గలగల పారే కృష్ణమ్మ.. మరోవైపు పర్వత శ్రేణులతో పర్యాటకులను ఆకట్టుకునే ఈ నగరం దేశంలోనే ఒక ముఖ్య వాణిజ్య కేంద్రంగా ఆకట్టుకుంటోంది. చదువుల తల్లికి పుట్టినిల్లుగా పిలిచే ఈ నగరాన్ని విద్యలవాడ అని కూడా అంటారు. ఇవేకాదు, మరెన్నో ప్రత్యేకతలను కలిగిన నగరం విజయవాడ. విజయవాడ నగరానికి ఉత్తరాన బుడమేరు నది, దక్షిణంలో కృష్ణానది, తూర్పున బంగాళాఖాతం, పడమరన ఇంద్రకీలాద్రి పర్వతం, పొలిమేరలో పచ్చని కొండపల్లి రక్షిత అడవులు ఉన్నాయి. ప్రకృతి అందాలే కాదు, చారిత్రక ఆనవాళ్లు కూడా ఉన్నాయి. విజయవాడ సమీపంలోని మంగళగిరి ఆలయం దక్షిణ భారతదేశంలోనే అతి పురాతన వైష్ణవ ఆలయాలలో ఒకటి. కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజ్, భవానీ ద్వీపం, అమరేశ్వరాలయం, మొగల్రాజపురం, ఉండవల్లి గుహలు, గుణదల మాతా పుణ్యక్షేత్రం (సెయింట్ మేరీస్ చర్చి) విజయవాడలో ఉన్నాయి.

- శాతవాహనులు ఏలూరు, గుంటూరు, నూజివీడు, గుడివాడలను కలిపి రాజధానిగా పాలించేవారని తెలిసింది.
- ఇంద్రకీలాద్రి పర్వతంపై లభించిన క్రీ.శ. 927-933 కాలానికి చెందిన తాళపత్ర గ్రంథాల్లో... ఈ రాజ్యం పేరు రాజ చోలేంద్రపురం.
- క్రీ.పూ.5-6 కాలంలో విష్ణుకొండిన్య విజయవాడను కేంద్రంగా చేసుకుని పాలించారని పురాణాలు చెబుతున్నాయి.
- ఇంద్రకీలాద్రిలో అమ్మవారి ఆలయాన్ని 12వ శతాబ్దంలో రాజా మాధవ వర్మ నిర్మించారు.
- ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రంగా పేరొందిన 'కోహినూరు' వజ్రం విజయవాడ సమీపంలోని కొల్లూరు గనుల్లోనే లభించింది.
- కృష్ణా - గోదావరి జిల్లాలను కలిపే ప్రకాశం బ్యారేజీని 1855లో సర్ ఆర్థర్ కాటన్ నిర్మించారు.
- 5వ శతాబ్దం నాటి గుహలు మొగలరాజపురంలో ఇంకా చెక్కు చెదరలేదు.
- విజయవాడ మున్సిపాలిటీకి 126 ఏళ్ల చరిత్ర ఉంది.
- ఇండియాలోని అతిపెద్ద బస్సు టెర్మినల్ విజయవాడలోనే ఉంది.



కళలు



## ఐటీ కొలువులు వదులుకుని నృత్య సాధన

భారీ వేతనాలు 'భామా కలాపం'లో సత్యభామ బారెడు జడ ముందు చిన్నబోతున్నాయి. సిలికాన్ వ్యాలీ కంటే కూచిపూడి అగ్రహారమే గొప్పగా అనిపిస్తున్నది. ఐటీ దిగ్గజాలు నారాయణమూర్తి, ప్రేమ్‌జీ, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌ల విజయ గాథలతో పోలిస్తే వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి మొదలైన గురుపరంపర నృత్య ప్రయోగాలే అబ్బురపరిచాయి. ఇంకేముంది, సాఫ్ట్‌వేర్ కొలువులు వద్దనుకున్నారు. రాజీనామాలు సిద్ధం చేసుకున్నారు. అద్దాల ఆఫీసులో లాగాఫ్ అయిపోయి నృత్యాలయంలో లాగిన్ అయ్యారు. ఇక్కడ ఒత్తిడిలేదు. అనుక్షణం ఆనంద నర్తనమే. ఎవరో తరుముతున్నట్టు కీబోర్డుపై పరుగులు పెట్టిన వేళ్లు నాట్య ముద్రలతో మురిపిస్తున్నాయి. కంప్యూటర్ స్క్రీన్ కారణంగా అలసిపోయిన కళ్లు సువిశాలంగా విప్పారి నవరసాలు పలికిస్తున్నాయి. గంటల తరబడి కుర్చీలకు పరిమితమై బరువెక్కిపోయిన శరీరాలు నృత్య సాధనతో తీరైన ఆకృతిని పొందుతున్నాయి.



## కొలిమి రాజేస్తేనే బతుకుల్లో వెలుగు

వాళ్లను ఊరు తరిమింది. ఉన్న ఊరిలో పనుల్లేవు. నిలువ నీడా, జానెడు భూమీ లేదు. రెక్కల కష్టమే బతుకుదెరువు. ఇంటిల్లిపాదీ పొద్దంత పనిచేస్తేనే రేపటికింత బువ్వ. పనుంటే కడుపు నింపుకుంటారు. లేకుంటే పస్తులే. వాళ్ల గుండెల్నిండా దిగులు. దుఃఖం. బుక్కెడు బువ్వ కోసం కష్టాలెన్నోపడ్డరు. ఉన్న ఊరినీ, కన్నవాళ్లనూ వదిలి వందల కిలోమీటర్ల దూరానికి వలస వచ్చిన్రు. బతుకు పోరుచేస్తున్నరు. నగర కూడళ్ల దాపున బొగ్గు బుక్కి అగ్గి రాజేస్తున్నారు. రగిలే కొలిమి పక్కన చెమట, నెత్తురు ఆవిరవుతున్న బడుగు జీవులు. వాళ్లే జిటి కమ్మరోళ్లు. ఫుట్‌పాత్‌లపై వేసుకున్న డేరాలే వీళ్లకు నిలువ నీడనిచ్చే కన్నతల్లి. అక్కడే నిద్ర, అక్కడే తిండి. ఎండల్లో ఎండుతూ, వానల్లో నానుతూ. జీవన్మరణ పోరాటం వాళ్లది. ఎక్కడో మహారాష్ట్రలోని నాందేడ్, పర్భణీ ప్రాంతాలనుంచి వలస వస్తారు. కొలిమిలో ఇనుమును కరిగించి వివిధ పనిముట్లు తయారు చేస్తారు. రోజంతా పనిచేసినా ఐదారు వందల రూపాయలకు మించవు. ఒక్కో ఇంట్లో పదిమందికి పైనే ఉంటారు. ఇప్పుడే పుట్టిన నవజాత శిశువు నుంచీ తొంభై ఏండ్లు దాటిన వృద్ధులున్నారు. వాళ్ల తాతల తరం నుంచీ ఇదే బతుకు. కొలిమి రాజేస్తేనే బతుకుల్లో వెలుగు. లేకుంటే చీకటే.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# జాతీయం

నిన్ను చూసే కాదు నీ తండ్రిని చూసి కూడా ఇక్కడ ఎవరూ భయపడరు. మీ కళ్ల ముందే 50 మంది ఎమ్మెల్యేలను తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. ఏమీ కాలేదు.
-దేవేంద్ర ఫడణవీస్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి






## లక్షద్వీప్‌ల్లోకి ప్రవేశం నిషేధం భద్రతాపర సమస్యలే కారణం

జాతీయ భద్రత, ప్రజా భద్రత సమస్యలను పేర్కొంటూ లక్షద్వీప్‌ల్లోని మొత్తం 36 దీవుల్లో 17 దీవుల్లోకి ప్రవేశించడాన్ని జిల్లా యంత్రాంగం నిషేధించింది. 17 కేంద్రపాలిత ప్రాంతంలోని జనావాసాలు లేని ద్వీపాలు, సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ప్రవేశానికి అనుమతి తప్పనిసరిగా అవసరమని జిల్లా యంత్రాంగం ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది. ఈ విషయంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పీసీ) సెక్షన్ 144 ప్రకారం లక్షద్వీప్ జిల్లా మేజిస్ట్రేట్ (డీఎం) ఒక ప్రకటన జారీ చేశారు. కొబ్బరి కాయలు కోసే కూలీల కోసం తాత్కాలిక నిర్మాణాలున్న జనావాసాలు లేని దీవుల్లో ఉగ్రవాద లేదా స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ ప్రకటనపై నిర్ణయం తీసుకున్నారు. వీరిలో చట్టవిరుద్ధమైన, సంఘవిద్రోహ, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు కూడా ఉండవచ్చని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా పరిపాలన విభాగం తెలిపింది. ఆయుధాలు లేదా మాదక ద్రవ్యాలను దాచడానికి ఆశ్రయం లేదా దాగుడుమూతలు ఆడుతూ దొరకని వారిని కట్టడి చేయడమే ఈ ఉత్తర్వుల ఉద్దేశమని పేర్కొన్నారు. దేశంలోని ముఖ్యమైన, కీలకమైన సంస్థలు, రద్దీగా ఉండే ప్రదేశాలపై టెర్రర్ గ్రూపులు లేదా సంస్థలు దాడి చేసి ధ్వంసం చేసే అవకాశాలను పరిగణనలోకి తీసుకుని, ముందు జాగ్రత్త చర్యలు అవసరమని ఆర్డర్ పేర్కొంది. లక్షద్వీప్‌లోని జనావాసాలు లేని 17 దీవుల్లోకి రాతపూర్వక అనుమతి లేకుండా ప్రవేశాన్ని నిషేధించడం సముచితమని డీఎం పేర్కొంది.

అప్రమత్తం

## 24 గంటల్లో 226 కోవిడ్ కేసులు నమోదు

గత 24 గంటల్లో దేశంలో కొత్తగా 226 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం వీరి సంఖ్య 3653కి చేరింది. 2019లో దేశంలోకి మహమ్మారి ప్రవేశించినది మొదలుకొని మొత్తం 4,46,78,384 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 3653 కేసులు మాత్రం యాక్టివ్ కేసులుగా ఉన్నాయి. కొత్త వేరియంట్ జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేశారు.



సహకారం

## నేర పరిశోధనలపై భారత్-సౌదీ ఒప్పందంపై చర్చలు

భారతదేశం, సౌదీ అరేబియా క్రిమినల్ కేసులకు సంబంధించిన దర్యాప్తులో పరస్పరం అధికారిక సహాయాన్ని పొందేందుకు న్యాయ సహాయ ఒప్పందం (ఎంఎల్‌ఏటీ)పై సంతకం చేసేందుకు చర్చలు జరుపుతున్నాయి. భారతదేశం ఇప్పటివరకు 45 దేశాలతో ఎంఎల్‌ఏటీలపై సంతకం చేసింది.



పరిశీలనకు

## ఈవీఎంల పనితీరుపై వినతి

ఈవీఎంల పనితీరుపై తలెత్తిన సందేహాలను పరిష్కరించాలని ఎస్పీ, డీఎంకే నేతలు ఈసీని కోరారు. వలస కార్మికుల కోసం మల్టీ-నియోజకవర్గ రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ నమూనాను అభివృద్ధి చేసినట్లు ఎన్నికల సంఘం యంత్రం పనితీరును పరిశీలించేందుకు రాజకీయ పార్టీలను ఈసీ ఆహ్వానించింది. ప్రతిపాదిత పార్టీలపై విపక్షాలు విభేదించాయి.

పటిష్టతకు

## 2 నుంచి 7 వరకు గోవాలో ఆర్ఎస్ఎస్ సమన్వయ సమావేశం



జనవరి రెండు నుంచి ఏడో తేదీ వరకు గోవాలో ఆర్ఎస్ఎస్ అఖిల భారత సమన్వయ సమావేశాన్ని నిర్వహించనుంది. సంఘ సీనియర్ అధికారులు చీఫ్ మోహన్ భగవత్, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే ఈ సమావేశాల్లో పాల్గొంటారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రాయ్‌పూర్ (ఛత్తీస్‌గఢ్)లో జరిగిన అఖిల భారత కార్యవర్గ సమావేశంలో చర్చించిన అంశాలపై సంస్థ పురోగతిని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ సమీక్షించారు. గోవాలోని పోండాలోని నాగేషిలో ఈ సమావేశం జరగనుందని ఆర్ఎస్ఎస్ ప్రచార ఇన్‌ఛార్జ్ సునీల్ అంబేకర్ తెలిపారు.సంఘ్, భారతీయ కిసాన్‌సంఘ్, విశ్వహిందూ పరిషత్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాల్గొనే అనధికారిక సమావేశం.

ఎలా జరిగింది!

## మాజీ ఎమ్మెల్యే ఇంటి పెరట్లో మహిళ శవం

మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని గ్రామంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే తాళం వేసి ఉన్న బంగ్లా వెనుక కుళ్లిపోయిన మహిళ మృత దేహాన్ని పోలీసులు కనుగొన్నారు. ఆ శవంను పాక్షికంగా పూడ్చి పెట్టినట్లు పోలీసులు శనివారం తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కాంత నలవాడే కుటుంబ సభ్యులు బంగ్లా ఆవరణను శుభ్రం చేస్తుండగా మృతదేహాన్ని గుర్తించామని, ఆ ఇంట్లో తాము అప్పుడప్పుడు మాత్రమే ఉంటామని వారు తెలిపారు. బంగ్లా వెనుక భాగంలో మట్టిలో పాక్షికంగా పూడ్చివేసిన మహిళ మృతదేహం కనిపించింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

భారత రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగించాలి. జీ 20 బాధ్యతలు తీసుకోవడం సంతోషకరం. - పుతిన్, రష్యా అధ్యక్షుడు



LISTEN




సైప్రస్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్న జైశంకర్, సైప్రస్ కౌంటర్ ఇయోనిస్ కసౌలిడెస్ ప్రతినిధుల సభ అధ్యక్షుడితో చర్చలు జరిపారు.

# ఎఫ్‌డీఐలకు ఇతోధిక ప్రోత్సాహం
## స్టార్టప్‌ల నిలయం భారత్: జై శంకర్

నికోసియా కోవిడ్ మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితంగా దేశ చరిత్రలో అత్యధిక ఎఫ్‌డీఐ ప్రవాహాలు, అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ ఏర్పడిందని భారత్ విదేశాంగమంత్రి ఇఏఎం జై శంకర్ చెప్పారు. కరోనా కాలంలో ప్రపంచం పరిమాణాత్మక సడలింపు వంటి జోక్యాలపై దృష్టి సారించగా భారతదేశం సంస్కరణలకు మార్గం సుగమం చేయడంలో బిజీగా ఉందని సైప్రస్‌లో జరిగిన ఒక వ్యాపార కార్యక్రమంలో జైశంకర్ అన్నారు. భారతదేశం-సైప్రస్ ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను విస్తరించడం గురించి ఆయన ప్రసంగించారు.'మేము మా చరిత్రలో అత్యధిక ఎఫ్‌డీఐల ప్రవాహాలను అందుకుంటున్నాం. గతేడాది ఎఫ్‌డీఐగా 81 బిలియన్ డాలర్లు పొందాం. ప్రపంచంలోని అతిపెద్ద స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థల్లో ఒకటిగా మారాం. ఇప్పుడు దాదాపు 100 యునికార్న్‌లకు ఆతిథ్యమిస్తున్నా'మని ఆయన చెప్పారు. భారతదేశ వాణిజ్యం చాలా గణనీయంగా విస్తరించిందని మంత్రి పేర్కొన్నారు. 2021-22లో ఎగుమతులు మొదటిసారిగా 400 బిలియన్ డాలర్ల స్థాయిని అధిగమించాయని, ఈ సంవత్సరం 470 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని నిర్దేశించామని ఆయన చెప్పారు. సైప్రస్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్న జైశంకర్, సైప్రస్ కౌంటర్ ఇయోనిస్ కసౌలిడెస్ ప్రతినిధుల సభ అధ్యక్షుడితో చర్చలు జరిపారు. సైప్రస్ వ్యాపార, పెట్టుబడి సంఘాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, 2025 నాటికి ప్రధాన ఉత్పాదక కేంద్రంగా 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. వాతావరణ మార్పు సమస్యను పరిష్కరించడానికి భారత్ నూటికి నూరు శాతం కట్టుబడి ఉందని జైశంకర్ తన ప్రసంగంలో హామీ ఇచ్చారు. జీవనశైలి మార్పును సమర్థించడం భారత్ చేస్తున్న కార్యక్రమాల్లో ఉందన్నారు.

### ఎయిర్‌పోర్టులో పార్శిల్‌లో నాలుగు పుర్రెలు లభ్యం

మెక్సికన్ విమానాశ్రయంలో ఒక ప్యాకేజీలో నాలుగు మానవ పుర్రెలు కనుగొన్నారు. వాటిని కొరియర్ ద్వారా అమెరికాకు పంపాల్సి ఉందని స్థానిక అధికారులు తెలిపారు. సెంట్రల్ మెక్సికోలోని క్వెరెటారో ఇంటర్‌కాంటినెంటల్ ఎయిర్‌పోర్ట్‌లో కార్డ్‌బోర్డ్ పెట్టెలో అల్యూమినియం ఫాయిల్‌తో చుట్టిన పార్శిల్లో నాలుగు పుర్రెలు బయటపడ్డాయి. ఈ ప్యాకేజీని దేశంలోని అత్యంత హింసాత్మక ప్రాంతాల్లో ఒకటైన పశ్చిమ తీర రాష్ట్రమైన మిచోకాన్ నుంచి వచ్చింది.

### ట్రంప్ టాక్స్ రిటర్న్ పత్రాలు విడుదల

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్ను రిటర్న్స్‌కు సంబంధించి ఆరేళ్ల పత్రాలను ప్రజాప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) విడుదల చేసింది. 2015 నుంచి 2020 వరకు ట్రంప్ సమర్పించిన రిటర్న్‌ల విడుదల గురించి ఆయనకు, డెమొక్రటిక్ ప్రతినిధులకు మధ్య ఎంతో కాలంగా వివాదం కొనసాగుతోంది. దీనికి అమెరికా సుప్రీంకోర్టు ఫుల్‌స్టాప్ పెట్టింది.



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బ్రిటన్ కింగ్ చార్లెస్ xxx ఆహ్వానం అందుకున్న వారిలో భారతీయ సంతతికి చెందిన బ్రిటిష్ మాజీ మంత్రి అలోక్ శర్మ కూడా ఉన్నారు. వాతావరణ మార్పులు ఎదుర్కోవడంలో అలోక్ శర్మ చేసిన కృషికిగాను ఆయనను యేడాది గౌరవనీయ జాబితా (కింగ్స్ న్యూ ఇయర్ ఆనర్స్ లిస్ట్)లో నైట్ అవార్డు లభించింది.

దారుణం

### చైనాలో రోజూ 9వేల కోవిడ్ మరణాలు

చైనా ఇప్పటికే రోజుకు 9,000 కోవిడ్ మరణాలను చూస్తోందని, ఇది జనవరిలో 25 వేలకు చేరుకోవచ్చని అమెరికా భావిస్తుంది. డిసెంబరు ఒకటిన చైనాలో మొత్తం కోవిడ్ సంబంధిత మరణాలు మిలియన్ మార్కును చేరుకున్నాయని ఆరోగ్య సంస్థ ఎయిర్‌ఫినిటీ క్లెయిమ్ చేసింది.



చర్చలు

### పుతిన్, జిన్ మధ్య వీడియో కాన్ఫరెన్స్ చర్చలు

రష్యా, చైనాల మధ్య సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. ఈ మేరకు శుక్రవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య జరిగిన వీడియో కాన్ఫరన్స్‌లో నిర్ణయించారు. ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాల నిర్ణయాలను వ్యతిరేకిస్తూ రష్యా వైపు ఒక్క భారత్ మాత్రమే నిలుస్తోంది. యుద్ధంలో కూడా అనుకున్న ఫలితాలను రాబట్టలేకపోతుంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'బాలయ్యలో ఉన్న ఓ గొప్ప లక్షణం ఏంటంటే కథకి ఒకసారి ఓకే చెప్పిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అందులో వేలు పెట్టరు. అలానే దర్శకుడు గోపీచంద్ మలినేనికి కూడా కన్విన్స్ అవుతాడు.

- సాయిమాధవ్ బుర్రా, డైలాగ్ రైటర్







12

హిట్టు-2 చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 13న డిజిటల్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం.



## రష్మికకు రిషబ్‌శెట్టి కౌంటర్; ఇద్దరి మధ్య కోల్డ్‌వార్

నటి రష్మిక, నటుడు రిషబ్‌శెట్టి మధ్య గత కొంతకాలంగా కోల్డ్‌వార్ నడుస్తోన్న విషయం తెలిసిందే. రక్షిత్‌శెట్టి హీరోగా, రష్మిక కథానాయికగా, రిషబ్‌శెట్టి తెరకెక్కించిన 'కిరిక్‌పార్టీ' 2016లో విడుదలై విజయాన్ని అందుకుంది. ఈ సినిమా విడుదలై ఆరేళ్లు అయిన విషయాన్ని తెలియజేస్తూ రిషబ్ ట్వీట్ చేశాడు. "మా సినిమా విడుదలై ఆరేళ్లు అయినప్పటికీ, మాకోసం మీరు చేసిన సందడి, థియేటర్లలో మీరు వేసిన విజిల్స్ మా చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. మమ్మల్ని మరోసారి ఆ రోజుల్లోకి తీసుకువెళ్తున్నాయి. ఈ సెలబ్రేషన్స్‌లో భాగమైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు" అంటూ హీరో, నిర్మాణ సంస్థ, మ్యూజిక్ డైరెక్టర్‌ను ట్యాగ్ చేశాడు. ఈ సినిమాలో రష్మిక కీలకపాత్ర పోషించినప్పటికీ ఆమె పేరును ట్యాగ్ చేయకపోవడంతో ఈ ట్వీట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది.

## మహేష్ కోసం రాజమౌళి భారీ స్కెచ్; హాలీవుడ్‌కు ధీటుగా

మహేష్ అభిమానులే కాదు, సినీ సెలబ్రెటీల సైతం 'ఎస్ఎస్ఎంబి 29' సినిమా ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఆత్రుతతో ఉన్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుంది. కాగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో కీలక అప్‌డేట్‌ను ప్రేక్షకులతో పంచుకున్నాడు. ఈ సినిమాను ఫ్రాంచైజీగా డెవలప్ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ మూవీకి సీక్వెల్స్ వస్తాయిని, ఈ సీక్వెల్స్ కథ మారుతున్నప్పటికీ ప్రధాన పాత్రలు మాత్రం అలాగే ఉంటాయిని వెల్లడించాడు. ప్రస్తుతం మొదటి భాగానికి సంబంధించిన స్క్రిప్ట్ ను పూర్తిచేసే పనిలో ఉన్నట్లు చెప్పాడు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టీ20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



## క్రికెటర్ రిషబ్ పంత్‌కు చిన్నపాటి ప్లాస్టిక్ సర్జరీ చేసిన వైద్యులు

రోడ్డు ప్రమాదానికి గురైె డెహ్రాడూన్‌లో చికిత్స పొందుతున్న టీమ్ఇండియా యువ క్రికెటర్ పంత్‌కు చిన్నపాటి ప్లాస్టిక్ సర్జరీ జరిగినట్లు ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ శ్యామ్ తెలిపారు. ముఖం మీద అయిన గాయాలకు డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో ఈ సర్జరీ చేసినట్లు పేర్కొన్నారు. తొలుత ఢిల్లీకి ఎయిర్ అంబులెన్స్ ద్వారా తరలించాలని భావించినప్పటికీ, మ్యాక్స్‌లోనే శస్త్రచికిత్సను నిర్వహించారు. ఈ మేరకు శ్యామ్ శర్మ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

### రేపటి మ్యాచ్‌లు

న్యూజిలాండ్ x పాకిస్థాన్
(2వ టెస్ట్, ఉ.10.30 నుంచి)

## నేటి నుంచే యాక్షన్ ప్లాన్ టీమిండియా ఆటతీరుపై చర్చ

శ్రీలంకతో టీ20 సిరీస్‌కు ముందు ముంబైలో టీమిండియా ఆటతీరుపై బీసీసీఐ అధికారులు భారత కెప్టెన్, కోచ్‌తో చర్చించేందుకు సిద్ధమయ్యారు. 2022 నాటి పొరపాట్లు 2023లో పునరావృతం కాకుండా చూసేందుకు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ కొత్త సంవత్సరం మొదటి రోజు నుంచే యాక్షన్ మోడ్‌లోకి వస్తోంది. ఇది టీ20 ప్రపంచకప్ 2022 పేలవమైన ప్రదర్శనపై సమీక్షతో ప్రారంభమవుతుంది. దీనిలో జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ నుంచి కఠినమైన ప్రశ్నలు, సమాధానాలు ఉంటాయి. వార్తా సంస్థ పీటీఐ కథనం ప్రకారం, నేడు, బీసీసీఐ ఉన్నతాధికారులు కెప్టెన్ రోహిత్, కోచ్ ద్రవిడ్‌తో టీమిండియా ఆటతీరుపై చర్చించనున్నారు. కారణాలను తెలుసుకున్న తర్వాత ముందుకు వెళ్లే మార్గంపై పనిచేయనున్నారు. ద్రవిడ్ గైర్హాజరీతో భారత జట్టులో ఉన్న ఎన్‌సీఏ (నేషనల్ క్రికెట్ అకాడమీ) చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉంది. బీసీసీఐ ఆఫీస్ బేరర్‌లతో ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్, ఎన్‌సీఏ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ భారత ప్రదర్శనను విశ్లేషిస్తారని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా 2023 ప్రపంచకప్ బ్లూప్రింట్‌పై చర్చించే అవకాశం ఉంది. రోహిత్‌శర్మ సారథ్యంలోని టీమిండియా ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ చేతిలో 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసి సెమీఫైనల్ నుంచే ఇంటిబాట పట్టింది. దీంతో 2013 నుంచి ఐసీసీ ట్రోఫీ కోసం భారత్ నిరీక్షణ మరింత పెరిగింది. కొత్త సంవత్సరంలో భారత జట్టు పాండ్యా కెప్టెన్సీలో జనవరి 3 నుంచి శ్రీలంకతో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ ముంబైలో జరగాల్సి ఉండగా, అంతకంటే ముందు ఈ సమావేశం ముంబైలోనే జరగనుంది.



చైతన్యరథం




ప్రపంచ మానవాళి మొత్తానికీ తెలుగుదేశం పార్టీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు. గడచిన సంవత్సర అనుభవాలను ఎదురొడ్డి 2023 సంవత్సరంలో భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి.

– బాలకృష్ణ, ఎమ్మెల్యే

# భువనేశ్వరిచే ఎన్టీఆర్ ట్రస్ట్ కేలండర్, డైరీ ఆవిష్కరణ

ఎన్టీఆర్ ట్రస్ట్ 2023 డిజిటల్ కేలండర్, డైరీని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈఓ కె రాజేంద్రకుమార్, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎం సాంబశివరావు, సీఓఓ ఏ గోపి, ఇన్ఫర్మేషన్ టెక్నలజి సలహా దారుడు డి రామకృష్ణ, ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ డీఇన్ డాక్టర్ ఎంవీ రామరావు, డైరెక్టర్ ఎన్ ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ డిజిటల్ కేలండర్ యాప్‌ని అందరూ తమ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చెసుకోవచ్చు. రక్తం కావలసిన వారు దిని నుంచి నేరుగా సంప్రదించవచ్చు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు ట్రస్ట్‌కు డోనేషన్ చేయదలచిన వారు ఒక క్లిక్‌తో డోనేషన్‌లను అందజేయవచ్చు. ఈ యాప్ ద్వారా దిన ఫలాలను తెలుసుకోవచ్చు.





## ఎక్కడ నుంచైనా పోటీకి సిద్ధం: గన్ని కృష్ణ

కాలర్ ఎగరేసుకొని గర్వంగా చెప్పండి అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నంలో పలికిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని, నాలుగేళ్ల జగన్ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. మోరంపూడి సెంటర్‌లో గన్నీస శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గన్ని కృష్ణ మాట్లాడారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్లలో నిత్యం మాట తప్పుతూ మడమ తిప్పుతూ మోసం చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీ, రూరల్, రాజానగరం నియోజకవర్గాల నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్ణయిస్తే రాజమహేంద్రవరం లోక్‌సభలో నుంచి పోటీ చేయడానికి సుముఖతగా ఉన్నానని గన్ని కృష్ణ అన్నారు. మాచర్ల, కుప్పం ఇతర ప్రాంతాల్లో వైకాపా నాయకులు, కార్యకర్తలు తెదేపాశ్రేణులపై దాడులు చేస్తే కేసులు పెట్టాల్సిన పోలీసులు తిరిగి బాధితులైన తెదేపాశ్రేణులపై కేసులు పెట్టి జైల్లో ఉంచడం దుర్మార్గపు చర్య అన్నార్లు, కందుకూరులో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించి నష్టపరిహారం అందించారని, వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తానన్నరని తెలిపారు.

### సంక్షిప్తం

**పదోన్నతులు**

రాష్ట్రంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. పివి సునీల్ కుమార్, మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్‌లకు డీజీపీ ర్యాంకులు దక్కాయి.

**వైకుంఠ దర్శనం**

తిరుమలలో జనవరి 2 నుంచి 11 వరకు వైకుంఠద్వార దర్శనం, 2న శ్రీవారి స్వర్ణ రథోత్సవం, 3న స్వామి పుష్కరిణి తీర్థ ముక్కోటి, శ్రీవారి చక్రస్నానం తదితర కార్యక్రమాలు జరుగుతాయి.

**ప్రత్యేక రైళ్లు**

సంక్రాంతి రద్దీకి అనుగుణంగా పలు ప్రాంతాలకు 16 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఈ రైళ్లలో రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. జనవరి 7 నుంచి 18 వరకు వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతారు.

### శుభాకాంక్షలు

తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నుతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలం అనే పరుగులో ఒక ఒక ఏడాది ముగిసింది. గత సంవత్సరం చేదు జ్ఞాపకాల్ని వదిలేసి నూతన లక్ష్యాలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడదామని అన్నారు. నూతన సంవత్సరంలో మీ కలలు నిజం కావాలని, విజయమనే గమ్యం వైపు సాగాలని అన్నారు.



LISTEN

అహ్మద్ షరీఫ్ సమక్షంలో విజయవాడ పార్లమెంటరి మైనార్టీ కమిటీ ప్రమాణ శ్రీకారోత్సవం, నియామక పత్రాల అందజేత కార్యక్రమం జరిగింది.

**వేధింపులు**

## దళిత నేతకు సోమిరెడ్డి పరామర్శ



కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ వేధింపులతో దళిత టీడీపీ నాయకుడు హర్ష ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఐదు రోజులుగా అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, తాను అతనను పరామర్శించానని అన్నారు. హర్ష కుటుంబ సభ్యులు పార్టీ అధినేత చంద్రబాబును కలిసి పరిస్థితి వివరించారని ఆయన అన్నారు.

**విచారం**

## ఉద్యోగులంటే సీఎంకు చులకన: రాంగోపాల్ రెడ్డి

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగుల్ని సీఎం జగన్ రెడ్డి, వైసీపీ నేతలు చులకన భావంతో చూడటం బాధాకరమని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విచార వ్యక్తం చేశారు. ఉద్యోగులంటే కనీసం గౌరవం ఇవ్వకపోగా వైసీపీ నేతలు అహంకారంతో నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# భరోసా @ చంద్రబాబు

మన కుటుంబంలో ఒకరికి సుస్తీ చేసింది. ఆసుపత్రిలో చేర్చాల్సిన పరిస్తితి. అప్పుడే కొత్తగా ప్రాక్టీసు ప్రారంభించిన యువ డాక్టరు వద్దకు వెళ్తారా? లేక అనుభవజ్ఞుడైన వైద్యుని వద్దకు వెళతారా? సరిగ్గా రాష్ట్రం పరిస్థితి కూడా ఇలాగే వుంది. రాష్ట్రానికి ఇప్పుడు సుస్తీ చేసింది. అనుభవజ్ఞుడైన వైద్యుడు అవసరం వుంది. ఈ పరిస్థితుల్లో ప్రజలందరికీ గుర్తుకు వస్తున్న పేరు చంద్రబాబునాయుడు. రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్ ను కాపాడగలిగే సత్తా, సామర్థ్యం ఒక్క చంద్రబాబుకే వున్నదని ప్రజలు గాఢంగా విశ్వసిస్తున్నారు. అందుకే చంద్రబాబు రాష్ట్రంలో ఏమూలకు వెళ్ళినా ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అంతటి ప్రజాస్పందన వ్యక్తం కావటానికి కారణం ఏమిటి? ప్రజలంతా ముక్తకంఠంతో చెప్పే సమాధానం ఒక్కటే. చంద్రబాబు అనుభవజ్ఞుడు. పాలనాదక్షుడు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడి తిరిగి గాడిలో పెట్టడం ఒక్క చంద్రబాబుకే సాధ్యం అన్న భావన అన్ని వర్గాలలో ప్రబలుతోంది. చంద్రబాబు పర్యటనలకు లభిస్తున్న ప్రజాస్పందన, అవలంబిస్తున్న వ్యూహాలకు అధికార పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. టీడీపి లేదా చంద్రబాబుపై చేసే విమర్శలన్నీ బెడిసికొడుతున్నాయి. చివరకు చంద్రబాబు వయస్సును లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయాలన్న తలంపుకు అధికార పార్టీ నాయకులు తెరటీశారు. యువకుడు అనే ఉద్దేశంతో అప్పుడే డ్రైవింగ్ సరిగా రాని వ్యక్తి చేతికి వాహనం ఇస్తే ఎన్ని ప్రమాదాలు జరుగుతాయో ఊహించుకోవచ్చు. ప్రస్తుత రాష్ట్ర పరిస్తితి ఇలాగే వుంది. చిన్న వయసులో అధికారం చేజిక్కినా, ప్రగతిశీల, అభ్యుదయ కారక ఆలోచనలు వుంటే అద్భుతాలు సృష్టించవచ్చు.











# కాలంతో పోటీ పడే చంద్రబాబు

చంద్రబాబు నాయుడు కాలంతో పోటీ పడే నవయువకుడు. యువకులు అని చెప్పుకునే ఎంతోమంది నాయకుల ఊహకు సైతం అందని వేగం చంద్రబాబుది. ప్రస్తుత పరిస్థితులను రెండున్నర దశాబ్దాల క్రితమే ఊహించి అమలు పరచిన గొప్ప దార్శనికుడు. పుట్టబోయే బిడ్డ భవిష్యత్ గురించి సైతం ఊహించి అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించటం చంద్రబాబుకే సాధ్యం. సహజంగా వయసనేది దేహానికే గాని, మనసుకు కాదు అని అందరూ అంటుంటారు. చంద్రబాబు మనసుకు వయసు ఎప్పుడూ ప్రతిబంధకం కాలేదు. అయితే ఆశ్చర్యకరంగా చంద్రబాబు దేహానికి సైతం వయసు ఛాయలు సోకక పోవటం విశేషం. ఊపిరిసలుపని పర్యటనలు వున్నప్పటికీ, గంటల తరబడి వాహనంపై నిలబడి వుండటం, అనర్గళంగా ఉపన్యాసం ఇస్తుండటం చూసిన వారెవరైనా చంద్రబాబుకు వయసు అనగలరా? అప్పట్లో ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబుకు మాత్రమే అది సాధ్యమయింది. ప్రజాసంక్షేమం పట్ల వున్న శ్రద్ధ, చిత్తశుద్ధి, నిబద్ధత కారణంగానే చంద్రబాబుకు అంతటి శక్తి వచ్చిందనేది నిర్వివాదాంశం. ఆ సంకల్ప బలమే చంద్రబాబుకు శ్రీరామరక్ష.









## ఎవరు యువకుడు?

వయస్సు అనేది కాలగమనంలో వచ్చే ఒక దశ. అది దేహానికే పరిమితం అయి వుంటుంది. మనసుకి కాదు. చంద్రబాబు వయసు గురించి వ్యంగ్య వ్యాఖ్యలు చేయటం అవి చేసే వారి దిగజారుడు తనాన్ని సూచిస్తున్నాయి. చంద్రబాబు ఒక్కరే సీనియర్ సిటిజన్ కాదు. ఈ దేశానికి ప్రధానిగా వున్న నరేంద్ర మోడీ సైతం సీనియర్ సిటిజనే. అంతేగాక ప్రస్తుత ముఖ్యమంత్రులు గా వున్న నవీన్ పట్నాయక్(76), అశోక్ గెహ్లాట్ (71). నితీష్ కుమార్ (71). స్టాలిన్ (69). కెసిఆర్ (68). మమత బెనర్జీ (67). వీరితో పాటు మొరార్జీ దేశాయ్, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు, దేవెగౌడ వంటివారంతా సీనియర్ సిటిజన్ లు అయిన తర్వాతే ప్రధానమంత్రులు అయ్యారు. వీరంతా ప్రజాజీవితంలో చెరగని ముద్ర వేసినవారే.

వీరిలో ఎవరికీ లేని వయసు నిబంధన చంద్రబాబుకే ఎందుకు వచ్చింది? చంద్రబాబును వేలెత్తి చూపడానికి ఇసుమంతైనా అవకాశం ప్రత్యర్థులకు దొరకదు. చంద్రబాబు ఇప్పటికీ రోజుకు 16 గంటలకు పైగా పని చేస్తారు. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసమే ఆయన అనుక్షణం తపిస్తారు. అందుకోసమే ఆయన సమయాన్నంతా వెచ్చిస్తారు. మరిప్పుడు యువకులు అని చెప్పుకునే కొంతమంది నాయకులు చేస్తున్నది ఏమిటి? ఉరకలెత్తే ఉడుకు రక్తాన్ని, ఆలోచనలను, ప్రజాసంక్షేమం కోసం వినియోగిస్తే ఉత్తమ సమాజ నిర్మాణానికి పునాది అవుతోంది. అయితే ఆ విధంగా జరుగుతున్నదా? ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఎంతో నమ్మకంతో ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని, విలువైన సమయాన్ని ప్రతీకార రాజకీయాల కోసమో లేక క్రీడా వినోదం కోసమో ఉపయోగించటం దురదృష్టకర పరిణామం. అందుకు ఫలితం రాష్ట్ర భవిష్యత్ ఒకతరం వెనక్కి వెళ్ళటం. డ్రైవింగ్ సరిగా రాని యువ పైలట్ కు విమానం నడపమని ఇస్తే ఫలితం ఎలా వుంటుందో, ప్రస్తుత రాష్ట్ర పరిస్థితి అదేవిధంగా వుంది.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏం చెబుతోంది?

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) తాజాగా రూపొందించిన ప్రామాణికాల ప్రకారం 66 నుంచి 79 సంవత్సరాల వారిని మధ్యవయస్కులు గా పరిగణించాలి. 80 నుంచి 99 సంవత్సరాల మధ్య వయసున్న వారిని పెద్దలు లేదా సీనియర్ సిటిజెన్ లుగా వ్యవహరించాలి. వృద్ధాప్యం అనే పదాన్ని నిర్వచించటానికి ఇప్పటి వరకు గీటురాయి లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది. అది దేశాన్ని, ప్రాంతాన్ని బట్టి మారుతుంటుంది.







# మీరు మనుషులేనా?

## నీతిమాలిన విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు ధ్వజం

కందుకూరు దుర్ఘటనలో 8మంది ప్రాణాలు కోల్పోయి బాధలో వుంటే నీతిమాలిన విమర్శలు చేస్తున్నారు. మీరు మనుషులేనా? అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు.కందుకూరు ఘటనలో మృతి చెందిన ఈదుమూడి రాజేశ్వరి కుటుంబ సభ్యుల్ని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున రూ.15 లక్షల ఆర్థికసాయం చేశారు. ప్రకాశం జిల్లా కొండపి మండలం పెట్లూరులో మృతురాలి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అక్కడికి వచ్చిన గ్రామస్థులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "కందుకూరు ఘటన బాధాకరమన్నారు. రాజకీయ నేతలు పర్యటనలకు వెళ్ళినప్పుడు పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేయాలి. పరదాలు కట్టుకుని వెళ్ళే సీఎం దగ్గరకు మాత్రం పోలీసులు వెళ్తున్నారని విమర్శించారు. నందిగామలో నాసభలో రాయి విసిరితే పోలీసులు సీరియస్ గా తీసుకోలేదని చెప్పారు. కర్నూలులో ఇలాగే వైసీపీ మూకలు వస్తే పోలీసులు పట్టించుకోలేదన్నారు. కందుకూరు ఘటన సమయంలో తాను అప్రమత్తం చేసినప్పటికీ. పోలీసులు ఎక్కడా కనిపించలేదని చెప్పారు. వెంటనే బాధితులను చూసేందుకు ఆసుపత్రికి వెళ్ళాను. మీటింగ్ రద్దు చేసుకున్నాను. పార్టీ ద్వారా. నేతల ద్వారా కలిపి రూ.25 లక్షల ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు ఇచ్చానని ఆయన వివరించారు. నేను సీఎంగా ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరించా. కానీ ఈ వైసీపీ నేతల మాదిరి ఎప్పుడూ వ్యవహరించలేదన్నారు. రాష్ట్రంలో కచ్చలూరు బోటు ప్రమాదం జరిగితే సీఎం జగన్ వెళ్ళలేదు. అన్నమయ్య డ్యాం కొట్టుకు పోతే కూడా జగన్ వెళ్ళలేదని చెప్పారు. 2023లో బాధలన్నీ తొలగిపోయి అందరికీ మంచి జరగాలి" అని చంద్రబాబు ఆకాంక్షించారు.

# పొగాకు రైతులకు పరామర్శ

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు ఆయనను చూసేందుకు వచ్చారు. కార్యకర్తలను, పొగాకు బ్యారన్ల వద్ద కూలీలను పలకరించారు.









